



# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 284

పేజీలు : 4 వెల రూ.4/-

**Circulated by :** Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

శుక్రవారం 22 మార్చి 2024


## ప్రచారానికి సర్వం సిద్ధం

- విజయవాడ ఏ-వన్ కన్వెన్షన్ సెంటర్?లో 23న ప్రత్యేక కార్యశాల
- 24, 25 తేదీల్లో కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబు పర్యటన
- 26నుంచి 'ప్రజాగళం' పేరుతో చిత్తూరు లోక్‌సభ స్థానం నుంచి ఎన్నికల ప్రచారయాత్ర





**విజయవాడ,కలంకౌంటర్ :** ఎన్నికల వేల చంద్రబాబు – పవన్ కీలక నిర్ణయాల దిశగా అడుగులు వేస్తున్నారు. రెండు పార్టీలు తమ అభ్యర్థుల పై తుది నిర్ణయానికి వచ్చారు. ఎంపీ అభ్యర్థుల విషయంలో బీజేపీ నుంచి స్పష్టత రాకపోవటంతో తమ అభ్యర్థులను ప్రకటించలేదు. బీజేపీ నుంచి కొన్ని మార్పులతో తాజా ప్రతిపాదనలు అందాయి. ఆ ప్రతిపాదనల్లో అమోదం, సీట్ల మార్పు, అభ్యర్థుల ఖరారు పైన కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఎన్నికల ప్రచార ప్రసంగాలపై వీరిమధ్య చర్చ జరిగినట్లు సమాచారం. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుతో జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ భేటీ అయ్యారు. ఎంపీ, మిగిలిన ఎమ్మెల్యే అభ్యర్థుల ఎంపికపై ఇరువురూ మాట్లాడుకున్నారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన ఉమ్మడి ప్రచార వ్యూహంపై నేతలిద్దరూ సుమారు గంటపాటు చర్చించుకున్నారు. టీడీపీ 128 శాసనసభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది.

**చంద్రబాబుతో పవన్ కల్యాణ్ భేటీ :** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుతో జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ గురువారం భేటీ అయ్యారు. హైదరాబాద్‌లోని చంద్రబాబు నివాసంలో ఇరువురు నేతలు సమావేశమయ్యారు. ఎంపీ అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల వ్యూహాలపై చంద్రబాబు, పవన్ చర్చించారు. తెలుగుదేశం–జనసేన–బీజేపీ సీట్ల సర్దుబాటు తర్వాత రెండు పార్టీల నేతలు కొంతమంది అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. మరికొందరి పేర్లు ప్రకటించాల్సి ఉన్న తరుణంలో ఇరు అగ్రనేతల భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి దూసుకెళ్తోంది. ఈ నేపథ్యంలో అభ్యర్థుల ప్రకటనతో జోరుమీదున్న టీడీపీ ఇప్పటికే దాదాపు అభ్యర్థులను ప్రకటించేసింది. ఎన్నికల షెడ్యూల్ ప్రకటన కంటే ముందే 128 మంది అసెంబ్లీ అభ్యర్థుల్ని ప్రకటించగా ఇక మిగిలిన అభ్యర్థుల ఎంపికపై టీడీపీ అధినేత చంద్రబాబు చేసిన కసరత్తు కొలిక్కి వచ్చింది. ఇప్పటికే అభ్యర్థుల ఎంపిక పూర్తికాగా అధికారిక ప్రకటనే తరువాయి అన్నట్లుగా పార్టీలో పరిస్థితులు కన్పిస్తున్నాయి. టీడీపీ ప్రకటించాల్సి ఉన్న 16 అసెంబ్లీ, 17 పార్లమెంట్ స్థానాల అభ్యర్థుల్ని ఇవాళ లేదా రేపట్లో ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఏపీలో మొత్తం 25 పార్లమెంట్ స్థానాలు ఉండగా టీడీపీ 17 ఎంపీ స్థానాల్లో పోటీ చేయడానికి సిద్ధమైంది. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే మొన్ననే ఎంపీ అభ్యర్థుల జాబితా ప్రకటించాలని చంద్రబాబు భావించారు. అయితే బీజేపీతో సీట్ల సర్దుబాటు చర్చల కారణంగా వాయిదా పడినట్లు సమాచారం.

**విజయవాడలో 23న ప్రత్యేక కార్యశాల :** తెలుగుదేశం పార్టీ లోక్‌సభ, శాసనసభ అభ్యర్థులకు ఈ నెల 23న ప్రత్యేక కార్యశాల నిర్వహిస్తోంది. విజయవాడలో ఏ–వన్ కన్వెన్షన్ సెంటర్?లో జరిగే ఈ కార్యక్రమానికి చంద్రబాబు హాజరు కానున్నారు. అభ్యర్థులతో పాటు ప్రతి నియోజకవర్గానికి ఇప్పటికే నియమించుకున్న అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్, పొలిటికల్ మేనేజర్, మీడియా మేనేజర్, సోషల్ మీడియా మేనేజర్లను వర్క్‌షాప్‌కు పిలిచినట్లు సమాచారం. రాబోయే 2 నెలల ఎన్నికల కార్యాచరణ, పోల్ మేనేజ్‌మెంట్‌లో అను-సరించాల్సి వ్యూహాలపై వారికి అవగాహం కల్పించనున్నారు. ఈ నెల 24, 25 తేదీల్లో కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబు పర్యటించనున్నారు. 26నుంచి 'ప్రజాగళం' పేరుతో చిత్తూరు లోక్‌సభ స్థానం నుంచి ఎన్నికల ప్రచారయాత్ర ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రోజుకు ఒక లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో చంద్రబాబు పర్యటించనున్నారు. ప్రతి రోజు ఉదయం ఒక శాసనసభ నియోజకవం-గ్ంలో 10 వేల మందితో 'ప్రజాగళం' సభ జరిపేలా ఏర్పాట్లు చేస్తున్నారు. మధ్యాహ్నం నాలుగున్నర గంటలకు మరో నియోజకవర్గంలో, రాత్రి ఏడున్నరకు ఇంకో నియోజకవర్గంలో రోడ్‌షో నిర్వహించనున్నారు. ఈ నెల 26 నుంచి సుమారు 20 రోజులపాటు ఎన్నికల ప్రచారం కొనసాగిస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి.

**27 నుంచి పవన్ కళ్యాణ్ పర్యటన :** చంద్రబాబు మార్చి 25, 26 తేదీల్లో కుప్పం నుంచి తన ప్రచారం పారంభించనుండగా పవన్ కళ్యాణ్ ఈ నెల 27 నుంచి కీలక స్థానాల్లో పర్యటనకు సిద్దమయ్యారు. తన వారాహి ద్వారా ప్రచారం చేయాలని డిసైడ్ అయ్యారు. హైదారాబాద్ నుంచి మంగళగిరికి వారాహిని తరలిస్తున్నారు. ముందుగా ఉత్తరాంధ్రలో ప్రచారం మొదలు పెట్టి గోదావరి జిల్లాల్లో కొనసాగించేలా ప్లాన్ చేస్తున్నారు. జగన్ కు దీటుగా మేనిఫెస్టో ప్లాన్ చేస్తున్నారు. ఎంపీ అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల వ్యూహాం, మేనిఫెస్టో రూపకల్పనపై వీరిద్దరు చర్చించినట్లు సమాచారం. కూటమి పార్టీలుగా ఎన్నికల ప్రచార ప్రసంగాలపై వీరిమధ్య చర్చ జరిగింది. ఎన్నికల ప్రచారంలో వీరిద్దరు కలిసి పాల్గొనే సమావేశాలతో పాటు ఎవరెక్కడ ఫోకస్ చేయాలనేది నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

**మేనిఫెస్టో కు తుది రూపు :** జనసేన – టీడీపీ పొత్తుల్లో ఖరారైన సీట్లలో రెండు చోట్ల మార్పులుంటాయని సమాచారం. తిరుపతి, మదనపల్లి సీట్లలో నిర్ణయం జరిగే ఛాన్స్ కనిపిస్తోంది. జగన్ 27వ తేదీ నుంచి ప్రచారం మొదలు పెట్టనుండటం తో వీరిద్దరూ సైతం పూర్తిగా ప్రజల్లోనే ఉండేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. రెండు పార్టీల నుంచి పార్లమెంట్ కు పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రకటించనున్నారు. జగన్ టార్గెట్ గా మేనిపెస్టోను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించారు. పవన్ కల్యాన్ ఎక్కువగా ఉత్తరాంధ్ర, గోదావరి లో ప్రచారం పైన ఫోకస్ చేయనున్నారు. చంద్రబాబు రాయలసీమ జిల్లాల్లో కొనసాగేలా ప్లాన్ చేసారు. బీజేపీ తో కలిసి ఉమ్మడి ప్రచారం పైన మరోసారి కమలం పార్టీ నేతలతో భేటీ కావాలని నిర్ణయించారు.

## హోలీ పండగలోపు కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన : సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్,కలంకౌంటర్ :** ఎట్టి పరిస్థితుల్లో మల్కాజిగిరి పార్లమెంట్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాల్సిందేనని కార్యకర్తలకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. తాను సీఎంగా ఉన్నానంటే ఆ గొప్పతనం మల్కాజిగిరి కార్యకర్తలదేనన్నారు. ఆనాడు కొందరు నాయకులు అమ్ముడుపోయినా, కార్యకర్తలు భుజాలపై మోసి గెలిపించి తనను ఢిల్లీకి పంపించారని గుర్తు చేశారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని నేతలతో సీఎం రేవంత్‌రెడ్డి గురువారం సమావేశమయ్యారు.

**మల్కాజిగిరి నుంచే కేసీఆర్ పతనం :** "దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ స్థానం మల్కాజిగిరి. నాటి గెలుపు ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగేలా చేసింది. కేసీఆర్ పతనం 2019లో మల్కాజిగిరి నుంచే మొదలైంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక.. 100 రోజులు పూర్తిగా పాలనపైనే దృష్టి పెట్టాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ రూ.10 లక్షలకు పెంపు, రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేశాం. మూడు నెలల్లోనే 30 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మన ప్రభుత్వానిది. మల్కాజిగిరి అభివృద్ధి కోసం కేంద్రంతో సఖ్యతగా ఉండి స్కైవేల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నాం. మెట్రో, ఎంఎంటీఎస్ రావాలన్నా, జవహర్‌నగర్ డంపింగ్ యార్డు సమస్య పరిష్కారం కావాలన్నా, లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలన్నారు.

**మల్కాజిగిరి ఎన్నిక అభ్యర్థిది కాదు..ముఖ్యమంత్రిది :** అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రమంతా తుపాను వచ్చినట్లు గెలిచినా, మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో ఆశించిన స్థాయిలో రాలేదు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కనీసం 4 స్థానాలు గెలిస్తే అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉండేది. అందుకే మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంలో ఇప్పుడు కాంగ్రెస్ జెండా ఎగరాలి. అప్పుడే మన ప్రాంతం అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుంది. కంటోన్మెంట్ ఉప ఎన్నికలోనూ గెలవాలి. హోలీ పండగలోగా అధిష్ఠానం అభ్యర్థులను ప్రకటిస్తుంది. కష్టపడిన వారిని ప్రభుత్వంలో భాగస్వాములను చేసే బాధ్యత నాది. ఉదయం 7 గంటలకే నాయకులు బస్తీ బాట పట్టాల్సిందే. ప్రణాళికాబద్ధంగా ప్రచారం నిర్వహించుకోవాలి. మల్కాజిగిరి క్యాంపెయిన్ మోడల్ రాష్ట్రమంతా అనుసరించేలా చేయాలి. ఈ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకం. మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నిక అభ్యర్థిది కాదు..ముఖ్యమంత్రిది. నా బలం..నా బలగం మీరేనని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

## కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన ఈడీ : ఢిల్లీలో టెన్షన్ టెన్షన్



**న్యూఢిల్లీ,కలంకౌంటర్ :** ఢిల్లీ మద్యం పాలసీ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ను ఈడీ అధికారులు అరెస్టు చేశారు. ఈ సాయంత్రం దాదాపు 12 మంది అధికారులతో కూడిన ఈడీ బృందం ఆయన నివాసానికి చేరుకొని కేజ్రీవాల్‌ను విచారించింది. ఆ తర్వాత ఉద్రిక్త పరిస్థితుల మధ్య ఆయన్ను అదుపులోకి తీసుకుంది. తాజా పరిణామాలతో సీఎం ఇంటివద్ద భారీగా పోలీసులు మోహరించడంతో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. సీఎం నివాసానికి ఆప్ నేతలు, పెద్ద సంఖ్యలో ఆప్ కార్యకర్తలు తరలివచ్చి ఆందోళన చేశారు. కేజ్రీవాల్ అరెస్టయినప్పటికీ ఆయన సీఎంగా కొనసాగుతారని దిల్లీ మంత్రి అతిషీ స్పష్టం చేశారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు కేజ్రీవాల్ అరెస్టు పెద్ద కుట్రేనని ఎంపీ రాఘవ్ చద్దా అన్నారు. మద్యం పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో విచారణకు రావాలని ఇప్పటికే ఈడీ తొమ్మిది సార్లు సమన్లు ఇచ్చినా కేజ్రీవాల్ హాజరయ్యేందుకు నిరాకరించిన విషయం తెలిసిందే. ఈ కేసులో కేజ్రీవాల్‌కు దిల్లీ హైకోర్టులో ఈరోజు ఊరట లభించలేదు. అరెస్టు నుంచి మినహాయింపు ఇచ్చేందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. ప్రస్తుతం ఈ కేసు పురోగతి దృష్ట్యా ఇందులో తాము జోక్యం చేసుకోలేమని చెప్పిన గంటల వ్యవధిలోనే ఈడీ అధికారులు ఆయన ఇంటికికి చేరుకుని అదుపులోకి తీసుకున్నారు. కేజ్రీవాల్ అరెస్టయినప్పటికీ ఆయన సీఎంగా కొనసాగుతారని దిల్లీ మంత్రి అతిషీ స్పష్టం చేశారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు కేజ్రీవాల్ అరెస్టు పెద్ద కుట్రతో కూడుకున్నదని ఎంపీ రాఘవ్ చద్దా అన్నారు.

**సుప్రీంకోర్టును ఆశ్రయించిన కేజ్రీవాల్ :** ఇదిలా ఉండగా ఈ అంశంపై కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మద్యం విధానం కేసులో మధ్యంతర ఉపశమనం కల్పిస్తూ ఆదేశాలిచ్చేందుకు దిల్లీ హైకోర్టు నిరాకరించడాన్ని ఆయన లాయర్లు సర్వోన్నత న్యాయస్థానంలో సవాల్ చేశారు. ఈ అంశాన్ని అత్యవసర జాబితాలో చేర్చి విచారణ జరిపించేందుకు లీగల్ టీమ్ ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఈ పిటిషన్‌పై శుక్రవారం ఉదయం వరకు విచారణ చేపట్టే అవకాశం లేదని తెలుస్తోంది.

**కేజ్రీవాల్ గొంతు అణచివేసేందుకే : ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ రాం నివాస్ గోయెల్**

కేజ్రీవాల్ ఇంటికి ఈడీ అధికారుల రాకపై ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ రాం నివాస్ గోయెల్ స్పందించారు. మనీశ్ సిసోదియాను అరెస్టు చేసినా ఇప్పటివరకు ఏమీ దొరకలేదన్న విషయం అందరికీ తెలిసిందే. ఎన్నికలకు ముందు కేజ్రీవాల్ గొంతు అణిచివేసేందుకే ఆయన్ను అరెస్టు చేయాలని చూస్తున్నారని గోయెల్ విమర్శించారు.

## దేవాన్ష్ పుట్టిన రోజు సందర్భంగా వెంకన్న సన్నిధిలో పూజలు





**తిరుమల,కలంకౌంటర్ :** తమ ఇంటిలో జరిగే ఏ శుభకార్యమైనా ఇలవేల్పు వెంకన్న వద్ద నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కుటుంబం...దేవాన్ష్ పుట్టిన రోజు వేడుకలను తిరుమలలో జరుపుకుంటోంది. నేడు దేవాన్ష్ పుట్టిన రోజు సందర్భంగా నారా భువనేశ్వరి, లోకేష్, బ్రాహ్మణి, దేవాన్ష్, ఇతర కుటుంబ సభ్యులు తిరుమల వెంకన్నను దర్శించుకున్నారు. దేవాన్ష్ పుట్టిన రోజును పురస్కరించుకుని తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రానికి అన్నదానం నిమిత్తం రూ.38 లక్షల విరాళాన్ని అందించారు. గురువారం ఉదయం అన్న వితరణ అనంతరం భక్తులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. అన్నప్రసాద వంటశాలను సందర్శించి అన్నదాన వివరాలను వాకబు చేశారు. ఏటా దేవాన్ష్ పుట్టిన రోజు సందర్భంగా తిరుమల సన్నిధిలో ఒక్కరోజు అన్నవితరణ చేయడం ఆనవాయితీగా వస్తోంది.

## లోకేశ అరెస్టుకు అనుమతివ్వాలంటూ దాఖలైన పిటిషన్‌పై విచారణ వాయిదా



**విజయవాడ,కలంకౌంటర్ :** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న నారా లోకేశ్ 'రెడ్‌బుక్' పేరిట అధికారులను బెదిరిస్తున్నారని, ఆయనను అరెస్ట్ చేసేందుకు అనుమతి ఇవ్వాలంటూ విజయవాడ ఏసీబీ కోర్టులో సీఐడీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. వచ్చే నెల 15కు వాయిదా వేస్తూ కోర్ట్ నిర్ణయించింది. కాగా 'రెడ్ బుక్' పేరిట లోకేశ్ అధికారులను బెదిరిస్తున్నారంటూ విజయవాడ ఏసీబీ కోర్టులో సీఐడీ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై లోకేశ్ తరపు న్యాయవాదులు గురువారం కౌంటర్ దాఖలు చేశారు. కౌంటర్ దాఖలు కావడంతో ఏప్రిల్ నెల 15న ఇరు పక్షాల వాదనలు వింటామని న్యాయమూర్తి చెప్పారు.

## ఏపీలో రాజకీయ హత్యలపై ఈసీ సీరియస్ : వివరణ ఇచ్చిన ఎస్పీలు




**అమరావతి,కలంకౌంటర్ :** గిద్దలూరు, ఆళ్లగడ్డ నియోజకవర్గాల్లో జరిగిన రాజకీయ హత్యలు, మాచర్లలో వాహనం తగలబెట్టిన ఘటనలను ఈసీ సీరియస్‌గా తీసుకుంది. ఈ మూడు హింసాత్మక ఘటనలపై ప్రకాశం, పల్నాడు, నంద్యాల జిల్లాల ఎస్పీలు పరమేశ్వర్‌రెడ్డి, రవిశంకర్ రెడ్డి, కె.రఘువీరారెడ్డిల నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా వివరణ తీసుకున్నారు. ముగ్గురు ఎస్పీలు గురువాం సీఈవో మీనా ఎదుట హాజరుకాగా ఒక్కొక్కరితో విడివిడిగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. శాంతిభద్రతలు కాపాడే విషయంలో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరించారు? రాజకీయ హత్యల దాకా పరిస్థితులు దిగజారే వరకు ఎందుకు వేచి చూడాల్సి వచ్చిందని ఎస్పీలను ప్రశ్నించారు. మాచర్ల నియోజకవర్గం చాలా కాలంగా సున్నిత ప్రాంతాల జాబితాలో ఉన్నా ఎందుకు నిర్లక్ష్యం చేశారని పల్నాడు ఎస్పీ రవిశంకర్‌రెడ్డిని నిలదీశారు. ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత హెచ్చరికలు జారీ చేసినా ఎందుకు నిర్లక్ష్యం చేశారని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల విషయంలో నేరుగా ఈసీ నిఘా పెట్టిందన్నారు. ముగ్గురు ఎస్పీలు ఇచ్చిన వివరణల నివేదికలను సీఈవో కేంద్ర ఎన్నికల సంఘానికి పంపనున్నారు.

**2018 గ్రూప్-1 మెయిన్స్ సింగిల్ జడ్జి తీర్పుపై హైకోర్టు పాక్షిక స్టే..** ఏపీపీఎస్సీ 2018 గ్రూప్–1 అంశంలో మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థుల జాబితాను రద్దు చేస్తూ సింగిల్ జడ్జి ఇచ్చి ఉత్తర్వులపై రాష్ట్ర హైకోర్టు పాక్షిక స్టే విధించింది. తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు ఉద్యోగంలో ఉన్నవారికి యథాతథ స్థితిని కల్పించింది. గ్రూప్ –1 మె-యిన్స్‌ను రద్దు చేస్తూ ఇటీవల సింగిల్ జడ్జి తీర్పు ఇచ్చారు. మెయిన్స్ రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని అందులో పేర్కొన్నారు. దీనిపై ఏపీపీఎస్సీ, రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో అప్పీల్ చేశాయి. విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం తాజాగా పాక్షిక స్టే విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణను ఈనెల 27కి వాయిదా వేసింది.

# ప్రవేటు బ్యాంకులు రైతుల ఆర్థిక స్వావలంబనకు సహకరించాలి

● సాంకేతిక విద్యా శాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి



**విజయవాడ,కలంకౌంటర్ :** బ్యాంకర్లు ఖాతాదారులకు శ్రద్ధతో సేవలందించాలని సాంకేతిక విద్యాశాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి అన్నారు. విజయవాడలోని విశాలాంధ్ర రోడ్డులో కరూర్ వైశ్యా బ్యాంక్ 836వ శాఖను నాగరాణి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చదలవాడ మాట్లాడుతూ వినియోగదారులకు సకాలంలో బ్యాంకింగ్ సేవలు అందినప్పుడే మంచి ఫలితాలు ఆశించవచ్చున్నారు. ప్రవేటు రంగ బ్యాంకులు గ్రామీణ ప్రాంతాలలోని రైతుల అవసరాలకు అనుగుణంగా మంచి పథకాలను ప్రవేశ పెట్టాలన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆంజనేయ జ్యువెలరీ నుండి వడ్లమూడి వెంకటరావు, మోడల్ డైరీ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పిన్నమనేని ధన ప్రకాష్, బ్యాంక్ జనరల్ మేనేజర్ నితిన్ ఆర్కాట్ రంగస్వామి, క్లస్టర్ హెడ్ సూర్య శ్రీ రామ్టేకె చేశారు. మరియు బ్రాంచ్ మేనేజర్ కెఎల్ వి ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు. కరూర్ వైశ్యా బ్యాంక్ 1916లో స్థాపించబడి, ఫైనాన్స్ రంగంలో ప్రముఖ బ్యాంకుగా అవతరించింది.

# ఎన్నికల వేళ కట్టుదిట్టమైన ఏర్పాట్లు:ఎస్ ఐ అనిల్



**పిట్టలవాని పాలెం,కలంకౌంటర్ :** ప్రస్తుతం ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున పిట్టలవాని పాలెం పరిధిలో కొన్ని కట్టు దట్టమైన ఏర్పాట్లు చేసినట్లు ఎస్ ఐ అనిల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాల పరిధిలో చెక్ పోస్ట్ ఎస్ పి ఆదేశాల మేరకు ఏర్పాటు చేయటం జరిగింది అన్నారు. వాహనాలలో ఎటువంటి అక్రమాలకు పాల్పడకుండా తమ సిబ్బంది నిత్యం పర్యవేక్షణ చేస్తూ ఉంటా రని అన్నారు. మద్యం ,డబ్బు తదితర వాటి తో ఎన్నికల సమయం లో ప్రజలను ప్రలోభాలకు గురి కాకుండా ఈ ఏర్పాటు చేయటం జరిగింది అన్నారు. ఒక వేళ తమ వాహనాలలో డబ్బు తదితర వస్తువులు తరలిస్తుంటే దానికి సంబంధించి ఆధారాలు చూపించాలి అన్నారు. అలా కాకుండా చట్టవ్యతిరేకమైన పనులు చేస్తే శిక్షకు గురి అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసమే టోఫెల్



**తిరువూరు,కలంకౌంటర్ :** చిన్న వయసులోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందాలంటే ఆంగ్ల భాషా పరిజ్ఞానాన్ని పరీక్షించే టోఫెల్ వంటి పరీక్షలు దోహద పడతాయని, వీటిల్లో అర్హత సాధిస్తే విదేశీ విశ్వ విద్యాలయాలు ఉపకార వేతనాన్ని కూడా మంజూరు చేస్తాయని, అదే విధంగా ఆంగ్ల భాష నేర్చుకునే క్రమంలో కొన్ని తప్పులు రావడం సహజమని, వ్యాకరణ దోషాల గురించి అంతగా ఆందోళన చెందవద్దని ఆంగ్ల భాషా ఉపాధ్యాయ సంఘ కన్వీనర్ యం. రాం ప్రదీప్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు డా. బి. ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో బుధ మరియు గురువారాల్లో టోఫెల్ పై జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నిరంతరం ఇంగ్లీష్ దిన పత్రికలను చదవాలని సూచించారు. ఉన్నత పాఠశాల ఇంచార్జి హెచ్ ఎమ్ కె. శంకర రావు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పి. కోటి రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డి. సింగరయ్య,సంఘ ప్రతినిధులు రత్నతేజ, చెన్నారావు, ప్రవీణ్, చటర్జీ తదితరులు పాల్గొన్నారు.

# జాతరలో రాజకీయ బ్యానర్లు కడితే కఠిన చర్యలు



**కోడూరు,కలంకౌంటర్ :** విశ్వనాథపల్లి అద్దంకి నాంచారమ్మ అమ్మవారి జాతర ఈనెల 24, 25 తేదీల్లో జరగనుంది. ఈ జాతరలో రాజకీయ బ్యానర్లు కడితే కఠిన చర్యలు తప్పవని అవనిగడ్డ సీఐ త్రినాథ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అమ్మవారి జాతరకి విచ్చేసే భక్తులు కానీ రాజకీయ పార్టీల నాయకుల బ్యానర్లు, జెండాలు ఏర్పాటు చేస్తే ఎన్నికల కమిషన్ విధించే చట్టపరమైన చర్యలకు బాధ్యులవుతారని హెచ్చరించారు.

# బుల్లితెరపైకి మైత్రీ మూవీ మేకర్స్

● మా అన్నయ్య, మార్చి 25న ప్రారంభం,




**ఒంగోలు, కలంకౌంటర్ :** ఆసక్తికరమైన మలుపులు, ఆకట్టుకునే కథలతో సాగే సీరియల్ను అందిస్తున్న జీ తెలుగు మరో సరికొత్త సీరియల్ను తన అభిమాన వీక్షకులకు అందించేందుకు సిద్ధమైంది. అన్నాచెల్లెళ్ల అనుబంధం, కుటుంబ నేపథ్యంలో సాగే ఆసక్తికరమైన కథ, కథనంతో రూపొందుతున్న సరికొత్త సీరియల్ మా అన్నయ్య', ఈ సీరియల్లో అన్నాచెల్లెళ్ల మధ్యనున్న అనుబంధం, ప్రేమ, బాధ్యతలు, అనురాగాలను కొత్తకోణంలో చూపించనున్నారు. అనూహ్యమైన కథతో రానున్న మా అన్నయ్య' మార్చి 25న సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు సాయంత్రం 6:30 గంటలకు, మీ జీ తెలుగులో ప్రారంభం కానున్నది. మా అన్నయ్య సీరియల్ కథ గంగాధర్ జీవితం చుట్టూ తిరుగుతుంది. ప్రముఖ నటుడు గోకుల్ మీనన్ గంగాధర్ పాత్రలో కనిపించనున్నారు. చిన్న వయసు నుంచే తన చెల్లెళ్ల బాగోగులు చూసుకునే బాధ్యతను తీసుకున్న ఒక అన్నయ్య కథే మా అన్నయ్య, ఒక మధ్యతరగతి కుటుంబంలో తోబుట్టువుల మధ్య బంధాన్ని మా అన్నయ్య సీరియల్ కళ్లకు కట్టినట్లు చూపించనుంది. ఈ సీరియల్ కు సంబంధించిన ప్రోమోలు ఇప్పటికే ప్రేక్షకులను ఆకట్టుకుంటూ అంచనాలను మరింతగా పెంచేశాయి. కుటుంబ నేపథ్యంలో సాగే కథతో రూపొందుతున్న ఈ సీరియల్ ప్రేక్షకుల అంచనాలను మించి వినోదం పంచేందుకు సిద్ధమవుతోంది. ఈ షో గ్రాండ్ లాంచ్ మరియు దాని కథాంశం గురించి జీ తెలుగు చీఫ్ కంటెంట్ ఆఫీసర్ అనురాధ గూడూరు మాట్లాడుతూ, జీ తెలుగు ప్రేక్షకులను అలరించే లక్ష్యంతో మర్కొ విలక్షణమైన కథను తీసుకురావడం మాకు సంతోషంగా ఉంది. ఆకట్టుకునే కథాంశం, ప్రతిభావంతులైన నటీనటులతో రూపొందుతున్న ఈ కథ మన హృదయానికి చాలా దగ్గరగా ఉంటుంది. అంతేకాకుండా, తెలుగు బుల్లితెరపై తొలిసారిగా ఒక కథానాయకుడి కోణం నుంచి చూడబోతున్న మా అన్నయ్య ప్రేక్షకులను తప్పక అలరిస్తుందనే నమ్ముతున్నామన్నారు.. ప్రధాన పాత్ర పోషిస్తున్న గోకుల్ మీనన్ మాట్లాడుతూ.. 'జి తెలుగులో నేను నటిస్తున్న రెండో సీరియల్ ఇది.ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ రూపొందిస్తున్న ఈ సీరియల్లో నటించడం చాలా ఆనందంగా ఉంది. భావోద్వేగాలతో కూడిన ఇలాంటి లోతైన పాత్రను పోషించడాన్ని గౌరవంగా భావిస్తున్నాను' అన్నారు. ఈ సీరియల్ ప్రారంభం సందర్భంగా మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు మాట్లాడుతూ. వెండితెరపైనే కాకుండా బుల్లితెర ప్రేక్షకులకూ వినోదం పంచడంలో భాగమవుతున్నందుకు సంతోషంగా ఉంది. ఆకట్టుకునే సీరియల్స్, కార్యక్రమాలతో విజయవంతంగా కొనసాగుతున్న జీ తెలుగు మా పరిధిని విస్తరించేందుకు ఒక అద్భుతమైన వేదికను అందిస్తోంది. భావోద్వేగభరితమైన కథతో రూపొందుతున్న 'మా అన్నయ్య' సీరియల్ ద్వారా ప్రేక్షకులను అలరించేందుకు ఉత్సాహంగా ఉన్నాం. వెండితెర మాదిరిగానే బుల్లితెరపైనా ప్రేక్షకులు మమ్మల్ని ఆదరించి, ఆశీర్వదిస్తారని ఆశిస్తున్నాం' అన్నారు.



## వచ్చే నెల 9న తెలుగు నూతన సంవత్సరం ఉగాది పర్వ దినాన వైసీపీ మ్యానిఫెస్టో విడుదల - మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

-విజయవాడ, కలంకౌంటర్ :

# అన్ని వర్గాలను అన్యాయం చేసిన వైసిపి ప్రభుత్వం - కాగిత కృష్ణ ప్రసాద్

**పెడన (కృష్ణా జిల్లా),కలంకౌంటర్ :** వైసీపీ ప్రభుత్వంలో నష్టపోని వంగం ఏది లేదని,రాక్షస పాలన అంతమొందించడం కోసం తెలుగుదేశం జనసేన,బీజేపీ ల కలయిక అని పెడన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. గురువారం 10వ వార్డులోని రాజీవ్ నగర్ కాలనీ, తూర్పు తెలుగు పాలెం, సింగరాయపాలెం, కట్లపల్లి ప్రాంతాలలో కాగిత ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ఓటమి ఖాయమని అందుకే టిడిపి నాయకులపై కార్యకర్తలపై దాడులకు తెగబడుతున్నారని కృష్ణ ప్రసాద్ అన్నారు. పరదాలు చాటున పాలన సాగించిన జగన్మోహన్ రెడ్డి మరోసారి బస్సు యాత్ర పేరుతో ప్రజలను మోసగించేందుకు సిద్ధం అంటూ బయలుదేరాడని ఎద్దేవా చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా చెత్తపై పన్నులు వేసిన చెత్త ముఖ్యమంత్రి జగన్ అని,బటన్ నొక్కుడు నిధులు బొక్కుడు జగన్ పథకం అని అన్నారు రాష్ట్ర పురోభివృద్ధి కోసం యువత భవిష్యత్తు కోసం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని జనసేన బిజెపి కూటమికి ప్రజలు మద్దతు చారిత్రాత్మకమైన అవసరముందని అన్నారు ప్రచారంలో పాల్గొన్న నాయకులు రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు సాదర బోయిన ఏడుకొండలు పోతర్లంక నాగేశ్వరరావు,మాజీ చైర్మన్ అబ్దుల్ ఖయ్యాం (హన్ను) పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యక్కల శ్యామలయ్య, 12వ వార్డు కౌన్సిలర్ మట్ట శివపావని మాజీ కౌన్సిలర్లు పరసా సూర్యనారాయణ బూసం ఆనందరావు, బెజవాడ నాగరాజు,



ఎర్ర నాగరాజు తెలుగుదేశం పార్టీ నాయకులు కమ్మగంటి వెంకటేశ్వరరావు, వెలికట్ల ప్రసాదు, వంకా ప్రసాదు సేనాపతి అజయ్, జల్లుల ఏడుకొండలు, పరసా జితేంద్ర, మహమ్మద్ హమీదుల్ల కొనకళ్ల శివశంకర్ బిజెపి నాయకులు మామిడి లక్ష్మీనారాయణ గుప్తా, కొల్లూరి రాధాకృష్ణ, జనసేన పార్టీ నాయకులు ప్రత్తిపాటి జయకృష్ణ, మట్టా నాని తదితరులు పాల్గొన్నారు

# సూపర్ సిక్స్ పథకాలతో మహిళల జీవితాల్లో వెలుగులు : జ్ఞానేశ్వరి





**గన్నవరం,కలంకౌంటర్ :** తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతాయని గన్నవరం నియోజకవర్గ టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు సతీమణి జ్ఞానేశ్వరి తెలిపారు. గురువారం సాయంత్రం విజయవాడ రూరల్ మండలం పడేసి కాలనీలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమం లో కోనేరు వెంకట నారాయణ, కోనేరు సందీప్, గ్రామ పార్టీ అధ్యక్షులు చాగంటి పాటి వెంకటకృష్ణ, వేలంకి శరత్ కుమార్, గోగం బాల కోటేశ్వరరావు, పొదిలి లలిత, అనుమోలు విజయ, గోగ్గినాల రాజేంద్ర ప్రసాద్, మాజీ సర్పంచి వరిపూటి కోటేశ్వరరావు, మువ్వా విజయ లక్ష్మి, రూరల్ మండల బీజేపీ అధ్యక్షుడు కురుమద్దలి ఫణి కుమార్, జనసేన అధ్యక్షుడు పొదిలి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# సక్షమ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ డౌన్ సిండ్రోమ్ దినోత్సవం





**కందుకూరు,కలంకౌంటర్ :** ప్రపంచ డౌన్ సిండ్రోమ్ దినం సందర్భంగా సక్షమ్ ఆధ్వర్యంలో కందుకూరు స్వర్ణ స్వయంకృషి మానసిక దివ్యాంగుల పాఠశాల లో గురువారం అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హరిణి ప్రజా వైద్యశాల డాక్టర్ తన్నీరు మల్లికార్జున, ఆలిండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవ రావు, భారతదేశ యువ సేవా సమితి నిర్వాహకులు పొడపాటి చక్రి,వాసవి క్లబ్ ప్రతినిధి గుర్రం అల్లురయ్య ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. సక్షమ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చన్నా వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ డౌన్ సిండ్రోమ్ తో జన్మించిన వారిలో సాధారణ తెలివితేటలు ఉంటాయి. కావున వారిని తరగతులలో అందరితో కలిపి చదువు చెప్పవచ్చు అన్నారు.డాక్టర్ తన్నీరు మల్లికార్జున మాట్లాడుతూ మానవునిలో 23 జతల క్రోమోజోములు ఉంటాయి. కానీ వీరిలో 21వ జత వద్ద ఒక క్రొమోజోము ఎక్కువగా ఉంటుంది దానివల్ల వీరి ముఖ కవళికలు ప్రత్యేకంగా ఉంటాయి. ప్రతి సంవత్సరం మార్చి 21 వ తేదీని డౌన్ సిండ్రోమ్ దినంగా పాటిస్తారు. ప్రపంచములో ప్రతి యేటా సుమారు మూడు వేల మంది డౌన్ సిండ్రోమ్ తో జన్మిస్తున్నారని అన్నారు. వీరి ఆయుః ప్రమాణం ఇప్పుడు సగటున 50 సంవత్సరాల కు పైగా పెరిగిందని అన్నారు.చక్కా కేశవ మాట్లాడుతూ దివ్యాంగుల సేవ దైవ సేవతో సమానమని అన్నారు. పొడపాటి చక్రి మాట్లాడుతూ దివ్యాంగుల సేవ మనందరి సామాజిక బాధ్యత అన్నారు. ఈ సందర్భంగా అయిదుగురు డౌన్ సిండ్రోమ్ విద్యార్థులకు జ్ఞాపికలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో అద్దంకి శ్రీనివాస రావు, గుర్రం రమేష్, పృథ్వి, మనోజ్, సుబ్బారెడ్డి, గోవింద్ రెడ్డి, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పెత్తందారులెవరో అర్థమవుతోందా రాజా?!

**విజయవాడ, కలంకౌంటర్ :** తనలో ఉన్న ఫ్యూడలిస్ట్ అవలక్షణాలన్నింటినీ ఎదుటివారికి అంటగట్టి బురదజల్లడం జగన్మోహన్ రెడ్డికి వెన్నతోపెట్టిన విద్య. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు కనీసం తమ ఎదుట నిలబడినా సహించలేని జగన్ అండ్ కో ఈ మధ్య పేదలకు, పెత్తందారులకు యుద్ధం అంటూ ప్రతిపక్ష నేతలపై ఎదురుదాడి చేస్తున్నారు. దెందులూరు నియోజకవర్గం తిమ్మనగూడెంలో జగన్ సామంతరాజు, వైసీపీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి నిన్న ప్రచారానికి వెళ్లిన సమయంలో బీసీ యువకులు పిప్పర దుర్గాప్రసాద్, ఆయన స్నేహితులు పంచాయతీ బెంచ్ పై కూర్చుని కష్టసుఖాలు మాట్లాడుకుంటున్నారు. మేం ప్రచారానికి వస్తే లేచి నిలబడి గౌరవించకుండా దర్జాగా కూర్చుని చేతులు ఊపుతారా అంటూ ఎమ్మెల్యే, ఆయన అనుచరులు కోపంతో ఊగిపోతూ విచక్షణా రహితంగా దాడిచేసి గాయపరిచారు. నాకు తెలిసి శతాబ్దాల క్రితం రాచరికంలో కూడా ఇంత దారుణమైన పరిస్థితులు లేవు. ఎవరు అసలుసిసలైన పెత్తందారులో ఇప్పుడైనా అర్థమవుతోందా రాజా?!

# ఎన్టీఆర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ యం సుహాసిని



**విజయవాడ, కలంకౌంటర్ :** ఎన్టీఆర్ జిల్లా లోని చౌటపల్లి, ఊటుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాన్పులు నిర్వహణ తీరు, లక్ష్యంల సాధనలు తీసుకోవలసిన చర్యలుపై ఆదేశాలు ఇచ్చారు. పి.హెచ్.సి లో వివిధ ఆరోగ్య కార్యక్రమాలు అమలు తీరు పర్యవేక్షించారు. పీహెచ్ సీ లో కాన్పులు చేయని వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ నిర్వహణ పరిశీలించి పలు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత వైద్యధికారులు, సిబ్బంది పాల్గొన్నారని జిల్లా వైద్యారోగ్య శాఖాధికరి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

# బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ పాలిటెక్నిక్ అధ్యాపకుని సస్పెండ్ చేసిన ప్రిన్సిపల్ నజీర్..

**బాపట్ల, కలంకౌంటర్ :** పట్టణంలోని ఇంజనీరింగ్ కాలేజీ సెకండ్ షిఫ్ట్ పాలిటెక్నిక్ అధ్యపకునిగా డిప్లొమా మెకానికల్ విభాగంలో పనిచేయుచున్న కొత్తమాసు. బాలాజీని, విద్యార్థి పట్ల అనుచితముగా ప్రవర్తించడం చేత, కాలేజీ విధుల నుండి సస్పెండ్ చేయడం మరియు విచారణకు ఆదేశించడం జరిగినదని ప్రిన్సిపాల్ డా.నజీర్ తెలియజేసినారు. పాలిటెక్నిక్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని కౌన్సిల్లింగ్ చేసే ప్రక్రియలో భాగంగా సదరు అద్యాపకుడు విచక్షణ కోల్పోయి దుర్భాషలాడుతూ మరియు చేయిచేసుకోవడం జరిగినది . దీనిమీద సత్వర విచారణ కమిటీ ని నియమించడం జరిగినది. బాపట్ల పాలిటెక్నిక్ వైస్ ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు విద్యార్థి వున్న హాస్పిటల్నుసందర్శించి అతని ఆరోగ్య పరిస్థితిని వాకబు చేయడం జరిగినది. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ డా.రవి కుమార్ విద్యార్థి తల్లి దండ్రులకు తగు న్యాయం సత్వరమే చేస్తాము అని హామీ ఇవ్వడం జరిగింది.

# విజయవాడలో భారీగా నగదు పట్టివేత...

**విజయవాడ,కలంకౌంటర్ :** విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం పరిధిలోని భాను నగర్ జంక్షన్ వద్ద గురువారం రూ.12 లక్షల నగదును ఎన్నికల అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అధికారిణి లత మీడియాతో మాట్లాడుతూ.. బ్యాంకు పత్రాలను పరిశీలించిన అనంతరం కొంత నగదుకు సరైన పత్రాలు లేకపోవడంతో సీజ్ చేసి ఐటీ అధికారులకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనల మేరకు కేవలం ఒక మనిషి ఎటువంటి పత్రాలు లేకుండా రూ.50 వేల వరకు తీసుకెళ్లొచ్చని చెప్పారు.

# ప్రతి ఎకరాకు రూ.10 - 15 వేల పరిహారం: మంత్రి జూపల్లి కృష్ణారావు



**భిక్కనూరు,కలంకౌంటర్ :** వడగండ్ల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి జూపల్లి కృష్ణారావు హామీ ఇచ్చారు. కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం అంతంపల్లి, జంగంపల్లి, దోమకొండ మండలం లింగుపల్లి గ్రామాల్లో పొలాలను మంత్రి పరిశీలించారు. వర్షం కారణంగా పంట నష్టం జరిగిన ప్రతి ఎకరాకు రూ.10వేల నుంచి 15వేల వరకు పరిహారం ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ప్రతి రైతును ఆదుకుంటాం. అధైర్య పడొద్దని భరోసా కల్పించారు. ఇప్పటికే 58.6 లక్షల మంది రైతులకు రైతు భరోసా సొమ్ము అందిందని, వచ్చే వారం రోజుల్లో మిగిలిన రైతులకు కూడా అందుతుందన్నారు. పదేళ్లు పాలించిన భారాస రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, కాంగ్రెస్ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నక్కల శ్రీను పార్ధివ దేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి, ఎంపీ బీదా మస్తాన్, ఎమ్మెల్యే బుర్రా



**కందుకూరు,కలంకౌంటర్ :** గుడ్లూరు మండలం చేవూరు ఎంపీటీసీ, మాజీ సర్పంచ్, రామాయపట్నం పోర్టు, సలహామండలి సభ్యులు నక్కల శ్రీను బుధవారం రాత్రి చెన్నై లో, చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు వారి పార్ధివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని దేవుడు ని పార్ధించారు ఈ కార్యక్రమం లో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు బీదమస్తాన్ రావు , స్థానికలి శాసనసభ్యులు మానుగుంట మహీదర్ రెడ్డి, కందుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్, కందుకూరు నియోజకవర్గం లో వైస్సార్సీపీ నాయుకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధిష్ఠానం ఆదేశిస్తే కడప నుంచైనా పోటీకి సిద్ధం

● దేశానికి బీజేపీ మంచిది కాదు ● ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వై.ఎస్ షర్మిల

**విజయవాడ,కలంకౌంటర్ :** విజయవాడలోని 'ఆంధ్రరత్న' భవన్‌లో కడప నేతలతో ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల సమావేశం ముగిసింది. కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశిస్తే కడప నుంచైనా పోటీకి సిద్ధమని ఆమె స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధిష్టానం ఆదేశిస్తే తనతో సహా ఏ స్థాయిలో ఉన్న నేత అయినా పోటీకైనా, త్యాగానికైనా సిద్దంగా ఉండాలని ఆమె సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఆదేశిస్తే ఎక్కడి నుంచైనా తాను పోటీకి సిద్ధంగా ఉన్నానని ఆమె పేర్కొన్నారు.

**సజ్జల గారూ..ప్రజలంతా సిద్ధంగా ఉన్నారు :** " నేనే కాదు.. రఘువీరారెడ్డి, ఇతర ముఖ్య నేతలు అయినా అధిష్ఠానం ఆదేశాలు పాటిస్తారు. సజ్జల రామకృష్ణారెడ్డి ప్రజా సమస్యలపై మాట్లాడకుండా మా గురించి ఎందుకు ఆలోచన చేస్తున్నారు?. మిమ్మల్ని ఇంటికి పంపడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారు సజ్జల గారూ. పోలవరం, రాజధాని, స్టీల్ ఫ్యాక్టరీ, హోదా కోసం కాంగ్రెస్ మాత్రమే పోరాటం చేస్తోంది. అవినాశ్ రెడ్డి అనే వ్యక్తి జగన్‌కు సొంత కజిన్. వైసీపీలో ఉండి కూడా అవినాశ్ రెడ్డి కడప స్టీల్ ఫ్యాక్టరీ కోసం ఎందుకు పోరాటం చేయలేదు?. దీనిపై సజ్జల, జగనన్న కూడా సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. అధిష్ఠానం ఆమోదం తర్వాత త్వరలోనే కాంగ్రెస్ జాబితా ఉంటుంది" అని వైఎస్ షర్మిల చెప్పారు. వచ్చే ఎన్నికలలో పోటీ చేస్తామంటూ 1500 దరఖాస్తులు అందాయని ఈ సందర్భంగా షర్మిల తెలిపారు. అన్నింటినీ పరిశీలిస్తున్నామని, సర్వేలు జరుగుతున్నాయని, అభ్యర్థులు ఇంకా ఫైనల్ కాలేదని ఆమె అన్నారు.

**ఏపీకి రాజధాని లేకపోవడం బాధాకరం :** బీజేపీలో విలువలు దిగజారి పోతున్నాయని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల అన్నారు. మన దేశానికి బీజేపీ పాలన మంచిది కాదని చెప్పారు. దేశంలో బీజేపీ ఉన్మాదాన్ని సృష్టిస్తోందని అన్నారు. మతాలను రెచ్చగొడుతూ, కులల మధ్య చిచ్చు పెడుతూ స్వార్ధ రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించిన బీజేపీని అధికారంలో నుంచి తొలగించే సమయం ఆసన్నమయిందని చెప్పారు. విజయవాడలో ఇండియా కూటమిలోని పార్టీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమానికి జై భారత్ పార్టీ అధ్యక్షుడు, సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ కూడా హాజరయ్యారు. దేశ అభివృద్ధిలో బీజేపీ పాత్ర శూన్యమని షర్మిల అన్నారు. దేశాన్ని అంబానీ, అదానీలకు దోచి పెట్టారని విమర్శించారు. స్థానిక ప్రభుత్వాలు కూడా బీజేపీ మెప్పు కోసం పని చేస్తున్నాయని అన్నారు. ఏపీలో గంగవరం పోర్టును అదానీకి తక్కువ ధరకే కట్టబెట్టారని విమర్శించారు. విశాఖ స్టీల్ ను కూడా వీరికి కట్టబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. బీజేపీని విమర్శించే నేతలపై సీబీఐ, ఈడీ, ఐటీ వంటి వాటిని ప్రయోగిస్తున్నారని, ఈ దాడులకు భయపడి బీజేపీపై ఇష్టం లేకపోయినా చాలామంది బీజేపీలో చేరుతున్నారని షర్మిల అన్నారు. చివరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను కూడా కలుషితం చేశారని విమర్శించారు. ఏపీకి పదేళ్ల పాటు ప్రత్యేక హోదా ఇస్తామని బీజేపీ చెప్పిందని... ఆ తర్వాత దాన్ని విస్మరించిందని అన్నారు. ప్రత్యేక హోదా వచ్చి ఉంటే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెంది ఉండేదని చెప్పారు. బీజేపీ మోసం చేస్తున్నా జగన్, చంద్రబాబు ఇద్దరూ మౌనం వహించారని విమర్శించారు. రాష్ట్రం విడిపోయి పదేళ్లు గడుస్తున్నా రాజధాని లేకపోవడం బాధాకరమని అన్నారు.




పట్టణంలోని రాజుపేట అష్టలక్ష్మి దేవాలయం దగ్గర ఆంధ్ర తెలంగాణ అంతరాష్ట్ర చెక్ పోస్ట్ ఏర్పాటు చేసిన పోలీసులు.. ఎన్నికల నియమావళి అమల్లోకి రావడం వలన పోలీసులు వాహనాలను విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు..

–తిరువూరు,కలంకౌంటర్ :

# 21వ వార్డులో ఇంటూరు సౌజన్య ప్రచారం





**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు పట్టణంలో 21వ వార్డు నందు కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం-జనసేన-బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ని గెలిపించాలంటూ ఆయన సతీమణి సౌజన్య గురువారం సాయంత్రం గవర్నమెంట్ హాస్పిటల్ వెనుక వైపు ప్రాంతంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. పెద్ద సంఖ్యలో మహిళలు, వార్డు నాయకులు సౌజన్య కి తోడుగా కార్యక్రమంలో పాల్గొని భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలు పంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన భర్తకి ఒకసారి అవకాశం ఇవ్వాలని, కందుకూరిని అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పాకల మల్లికార్జున, పట్టణ మహిళా కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముచ్చు లక్ష్మీరాజ్యం, కల్లూరి శైలజ, పట్టణ మహిళా కమిటీ సభ్యులు, వార్డు మహిళలు నాదెండ్ల మమత, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు, సంగా పాండురంగారావు, నాదెండ్ల మధు, అద్దంకి సుబ్బారావు, పతకమూరి వరప్రసాద్, ముక్కాల మహేష్, మాచవరం ఓంకారం, నాదెండ్ల శ్రీను, రంగస్వామి, పల్లెపు వెంకటేష్, గుమ్మ శివ, స్వర్ణ తిరుమలరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ కవితా కవితా దినోత్సవం



**ఒంగోలు,కలంకౌంటర్ :** తెలుగు సాహిత్య చరిత్రలో నన్నయ, ఎర్రన, తిక్కన త్రిమూర్తులు లాంటి వారని ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. ఎర్రన సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో ప్రపంచ కవిత్వ దినోత్సవాన్ని నిర్వహించారు. ఆర్డిఓ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న ఎర్రన విగ్రహానికి జలాభిషేకం నిర్వహించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎర్రన అక్షర రమ్యత, ప్రసన్న కథాకథన శైలి, తిక్కన నాటకీయ శైలిని అనుసంధానం చేస్తూ ఎర్రన్న సాగించిన సూక్తి వైచిత్రి తెలుగు సాహిత్యానికి అజరామరమైన కీర్తిని తీసుకు వచ్చిందని ముఖ్యఅతిథిగా పాల్గొన్న పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. ఎర్రన్న సాహిత్య పరిషత్ అధ్యక్షులు, కాలభైరవ ఉపాసకులు మైనంపాటి సాయికుమార్ మాట్లాడుతూ ఎర్రన్న మన గుడ్లూరు ప్రాంతం వారు కావటం జిల్లా వాసులు చేసుకున్న అదృష్టమని అన్నారు. ఆయన రచించిన హరివంశం, నృసింహ పురాణం రామాయణం, ఆంధ్రీకరించిన మహాభారతంలోని అరణ్య శేష పర్వం తెలుగు వారికి అంతర్జాతీయ ఖ్యాతిని తీసుకువచ్చాయని అన్నారు. ఎర్రన్నకు గుడ్లూరు లోని నీలకంఠేశ్వర స్వామి ఆరాధ్య దైవమని తెలిపారు. ముస్లిం రచయితల సంఘం అధ్యక్షులు షేక్ మహబూబ్ జాన్ మాట్లాడుతూ 14వ శతాబ్దపు కవి రచనలు 21వ శతాబ్దంలో కూడా సజీవంగా ఉన్నాయంటే రచయిత సామర్థ్యం, తెలుగు భాష వైభవం వ్యక్తం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ అభ్యుదయ కవి ఎర్రాశాస్త్రి, ప్రముఖ సాహితీ విమర్శకులు ఓరుగంటి ప్రసాద్, ప్రముఖ జ్యోతిష్య విద్వాన్ చివుకుల ప్రసాద్, శ్రీవారి సేవకులు పొత్తూరి బదరి తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ పోషక కేంద్రాలుగా అంగన్వాడీలు..సిడిపిఓ శర్మిష్ట



**కందుకూరు,కలంకౌంటర్ :** అంగన్వాడి కేంద్రాలను సంపూర్ణ పోషక కేంద్రాలుగా కందుకూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ శర్మిష్ట అభివర్ణించారు. కందుకూరు మండలం మాచవరం గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ 3 లో గురువారం జరిగిన పోషణ్ పక్వాడ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు.గర్భిణీలు బాలింతలు చిన్నారులకు పౌష్టికాహారం అందించాలన్నలక్ష్యంతో అంగన్వాడీ కేంద్రాలు పనిచేస్తాయని తెలిపారు. చిన్నపిల్లల తల్లులు ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యం పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని హితబోధ చేశారు. చిరుధాన్యాల వినియోగం ఎంతో మేలు చేకూరుస్తుందని పౌష్టికాహార విలువలు చిరుధాన్యాల్లో హెచ్చుగా ఉంటాయని అన్నారు పిల్లలకు చిన్నతనం నుండి మంచి పౌష్టికాహారం అందిస్తే ఎత్తుకు తగ్గ బరువు తో ఆరోగ్యంగా ఉంటారని సూచించారు.చిరుధాన్యాల వాడకం వలన గర్భిణీ, బాలింతలు, కిశోర బాలికలలో రక్తహీనత సమస్య తొలగిపోతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రాల సూపర్వైజర్ ప్రభావతి,మహిళా పోలీసు,గర్భిణీలు, బాలింతలు ,కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

# బూత్ స్థాయిలో నాయకులందరూ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి - బుర్రా, దేవేందర్ రెడ్డి





**కందుకూరు,కలంకౌంటర్ :** బూత్ స్థాయిలో నాయకులందరూ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి..జగనన్న కోసం సైనికుల్లా పని చేద్దాం అని కందుకూరు నియోజకవర్గం వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధు సూదన్ యాదవ్, రాష్ట్ర అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మన్ గుర్రంపాటి దేవేందర్ రెడ్డి అన్నారు. కందుకూరు వైస్సార్సీపీ కార్యాలయం లో కందుకూరు నియోజకవర్గ బూత్ స్థాయి నాయకులతో బుర్రా మధుసూదన్ యాదవ్, దేవేందర్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేసి ఎమ్మెల్యే గా బుర్రా మధుసూదన్ యాదవ్ ను, ఎంపీగా విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బూతు స్థాయి నాయకులకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలను గూర్చి వారు చర్చించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాబోయేది టిడిపి బిజెపి జనసేన ఉమ్మడి ప్రభుత్వమే - ఇంటూరి

● కాపు సోదరుల ఆత్మీయ సమ్మేళనంలో






**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు నియోజకవర్గం లింగసముద్రం పంచాయతీలోని జంగారెడ్డి పాలెం గ్రామంలో జనసేన కార్యకర్తలు, కాపు సోదరుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా కందుకూరు నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ రాబోయేది టిడిపి జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి ప్రభుత్వమని, ప్రభుత్వం వచ్చాక మీ అందరికీ తగిన స్థాయిలో గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు.మూడు పార్టీల కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి కందుకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుపును కృషి చేయాలని కోరారు.

# నారావారి కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



**తిరుమల, కలంకౌంటర్ :** మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మనవడు, నారా లోకేష్ కుమారుడు దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా తిరుమల కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామిని నారా భువనేశ్వరి, నారా లోకేష్, నారా బ్రాహ్మణి, దేవాన్ష్ శ్రీవారిని దర్శించుకున్నారు. వారితో కలిసి తూర్పు రాయాల్సిన పట్టభద్రుల ఎమ్మెల్సీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కర్తల కమిటీ చైర్మన్ కంచర్ల శ్రీకాంత్ శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు తీర్ధ ప్రసాదం, వేద ఆశీర్వచనం, స్వామివారి శేష వస్త్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ నారావారి కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్న ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధిస్తుందని, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతారని శ్రీకాంత్ ఆకాంక్షించారు. వీరి వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీవారిని దర్శించుకున్నారు.

# మీ ఇంటికి మీ రాజేష్



**కందుకూరు,కలంకౌంటర్ :** పట్టణం లో ని 22 వ వార్డ్ సుల్తాన్ మొహిద్దీన్ నగర్ లో గురువారం టీడీపీ నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ అధ్వర్యంలో 'మీ ఇంటికి మీ రాజేష్"కార్యక్రమం 2వ రోజు నిర్వహించారు.ఈ సందర్భంగా రాజేష్ ప్రతి ఇంటికి తిరుగుతూ తనని ఆదరించాలని ఎల్లపుడూ మీకు అందుబాటులో ఉంటానని అన్నారు. సుల్తాన్ మొహిద్దిన్ నగర్ వాసులు రాజేష్ ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆవుల నరసింహారావు(మాజీ బీసీ ఉద్యోగ సంఘ అధ్యక్షులు), వ వార్డ్ లీడర్ షాకీర్ అహ్మద్,గనిపినేని నరసింహారావు,మద్రెంబోయిన వెంకయ్య,పొడపాటి శ్రీను,గడ్డం మాల్యాద్రి,మహేష్, పుల్లయ్య,పొడపాటి వంశీ, పిన్నమరాజు ప్రభాకర్,శివాజీ,జి. బ్రహ్మయ్య,గోరంట్ల బ్రహ్మయ్య, సంగా రాము,జియా ఉద్దిన్,కరుముల్లా,షేక్ బుజ్జి, ఆరిఫ్ పద్మ,వసంత,ప్రసన్న,తదితరులు పాల్గొన్నారు.

# చిన్నాపురం లో ప్రచారం



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** బందరు మండలం చిన్నాపురం గ్రామంలో గత 3 రోజుల నుంచి విస్తృత ప్రచారం చేస్తున్న వైకాపా అసెంబ్లీ అభ్యర్థి పేర్నికృష్ణమూర్తి( కిట్టు) ప్రతి గడపకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న పేర్నికృష్ణమూర్తి (కిట్టు), పాల్గొన్న ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్ గత 3 రోజుల నుంచి చిన్నపురం గ్రామంలోనే పల్లె నిద్ర

# కొనకళ్ళ బ్రదర్స్ పర్యటన





**గన్నవరం,కలంకౌంటర్ :**గన్నవరం లో మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ రావు, టీడీపీ రాష్ట్ర నాయకుడు కొనకళ్ళ బుల్లయ్య అసెంబ్లీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు తో కలిసి ప్రముఖుల్ని కలిశారు.

# రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టీడీపీ అధికారంలోకి రావాలి : నారా భువనేశ్వరి





**కడప,కలంకౌంటర్ :** నిజం గెలవాలి' కార్యక్రమంలో భాగంగా రైల్వే కోడూరు, రాజంపేట, బద్వేల్?లో గురువారం నారా భువనేశ్వరి పర్యటించారు. భువనేశ్వరికి కార్యకర్తలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. రాష్ట్రం అభివృద్ధి చెందలంటే రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావాలని నారా భువనేశ్వరి వ్యాఖ్యానించారు. ' నిజం గెలవాలి' కార్యక్రమంలో భాగంగా అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో భువనేశ్వరి పర్యటించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక గుండె పగిలి చనిపోయిన వారిని ' నిజం గెలవాలి' నినాదంతో బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న విషయం అందరికి తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం అన్నమయ్య జిల్లాలో నారా భువనేశ్వరికి టీడీపీ శ్రేణులు భారీ స్వాగతం పలికారు. జిల్లాకు చేరుకున్న తమ అభిమాన నాయుడు సతీమణి జిల్లాలో పర్యటిస్తున్న విషయం తెలుసుకున్న టీడీపీ కార్యకర్తలు, నాయకులు భువనేశ్వరికి ఘన స్వాగతం పలికారు. పర్యటన భాగంగా రైల్వే కోడూరు టోల్?గేట్? వద్ద ఉన్న టీడీపీ కార్యాలయానికి నారా భువనేశ్వరి చేరుకున్నారు. అనంతరం బాధిత కుటుంబాలకు పరామర్శించేందుకు అక్కడి నుంచి బయలుదేరారు.

**ప్రతి ఒక్కరూ ధైర్యంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి :** యువతకు ఉద్యోగం రావాలన్నా, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, మహిళలకు భద్రత పెరగాలన్న రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావాలని నారా భువనేశ్వరి పేర్కొన్నారు. రాబోయే కురుక్షేత్ర సంగ్రామంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. సీఎం జగన్? మోహన్? రెడ్డి హయాంలో జరిగిన అన్యాయాలు, దాడులు, అవినీతికి ఓటు అనే వజ్రాయుధాన్ని ప్రయోగించాల్సిన సమయం ఆసన్నం అయ్యిందని వ్యాఖ్యానించారు. ప్రతి ఒక్కరూ టీడీపీకి ఓటు వేసి అధికారంలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

**టీడీపీ కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటాం:** రాజంపేటలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్దకు చేరుకున్న నారా భువనేశ్వరికి టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికి పుష్పగుచ్చాలు అందజేశారు. నారా భువనేశ్వరి కార్యకర్తలకు అభివాదం చేయగా కార్యకర్తలు పెద్ద ఎత్తున సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు. అనంతరం బద్వేల్ నుంచి బయలుదేరి పోరుమామిళ్ల కొత్త వీధి బలిజ కోటకు నారా భువనేశ్వరి పర్యటించింది. చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో అసువులు బాసిన బాధితులను ఆమె పరామర్శించారు. అనంతరం వారికి ఆర్థిక సాయంగా రూ.3 లక్షలను అందజేశారు.

# మైనారిటీల సంక్షేమానికి శక్తి వంచన లేకుండా కృషి చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి - బుర్రా



**కందుకూరు,కలంకౌంటర్ :**దివంగత మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి మైనారిటీల సంక్షేమానికి ఒక్క అడుగు ముందుకు వేస్తే ఆయన కుమారుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి రెండడుగులు ముందుకు వేసి మైనారిటీ వర్గాల సంక్షేమం అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా పని చేస్తున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రతి సంక్షేమ పథకాలు అర్హులైన మైనారిటీ కుటుంబాలకు అందించడం జరిగింది అని అందుకే మన యోగక్షేమాలకు పాటు పడే జగనన్నను మరలా గెలిపించుకోవాలని అని అన్నారు. జగనన్న మాట విని కందుకూరు నియోజకవర్గం అభ్యర్థిగా పోటీచేస్తున్నాను ఓటు వేసి నన్ను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీ అందించాలని కోరుతూ స్థానిక 4వ సచివాలయం పరిధిలో ఉన్న 6వ వార్డు కోటకట్ట రోడ్డు లో బుర్రా మధుసూదన్ యాదవ్ దంపతులు ఇంటి ఇంటికి వెళ్ళి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముస్లిం కమ్యూనిటీలు నాయకులు జామీయా మసీద్ వద్దకు ఎదురేగి బుర్రా దంపతులకు గజమాలతో స్వాగతం పలికారు . ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ రాష్ట్ర నాయకులు గణేషం గంగిరెడ్డి జిల్లా నాయకులు డిసిహెచ్ మాలకొండయ్య రేణమాల అయ్యన్న సచివాలయం కన్వీనర్లు షేక్ షాహుల్ హమీద్, సయ్యద్ నషీర్, తలపనేని గోపి, సయ్యద్ నయీం బాషా, పి.వెంకట రమణయ్య, తలారి ప్రసన్న కుమారి, షేక్ రహీం, తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు, మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఘన స్వాగతం పలుకుతూ పూల వర్షం కురిపిస్తూ బాణాసంచా కాల్చి ఘనస్వాగతం పలికారు.

# బిజెపి పశ్చిమ టిక్కెట్ గొలగాని రవికృష్ణ కి కేటాయించాలి

● అందరికీ ఆత్మీయుడు గోలగాని రవికృష్ణ ● మాతృభూమి రుణం తీర్చుకొనేందుకు రంగంలో దిగుతున్న సేవాతత్పరుడు గొలగాని ● బిజెపి అధిష్ఠానానికి యాదవ, బిసి సంఘం నాయకుల వినతి



**విజయవాడ పశ్చిమ,కలంకౌంటర్ :** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థిగా బీజేపీ తరపున ఎన్ ఆర్ ఐ గోలగాని రవికృష్ణ కి సీటు ఇవ్వనున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. పశ్చిమ నియోజకవర్గానికి చెందిన రవికృష్ణ 25 ఏళ్లుగా అమెరికాలో ఐటి కంపెనీ నిర్వహిస్తున్నారు.న్యూజర్స్ లో నివాసముంటున్న ఆయన తాను పుట్టిపెరిగిన జన్మభూమి రుణం తీర్చుకోవాలనే తపనతో విజయ-ంవాడలో ఎన్నో ఏళ్ళు గా తనవంతు ప్రజా సేవలో ముందంజలో ఉంటూ వచ్చారు. కరోనా కష్టకాలంలో వేలాదిమంది కి అయన చేయూత ఇచ్చిన విషయం స్థానికులకు విధితమే......అఖిలభారత చిరంజీవి అభిమానుల సంఘం అధ్యక్షుడు హోదాలో ఆయన చిరంజీవి లాగే ఎంతోమంది కి సేవలు అందించిన సందర్భాలున్నాయి. చిరంజీవి, పవన్ కల్యాణ్ లతో సన్నిహితునిగా మెదిలే రవికృష్ణ మానవతావాదిగా మంచి గుర్తింపు పొందారు. కరోనా నివారణకు ఆనందయ్య ఆయుర్వే మందుని విజయవాడ నగరంలో అందరికీ పంపిణీ చేసిన ఘనత ఆయనది. పశ్చిమ బీజేపీ అభ్యర్థిగా ఆయనకు సీటు ఇస్తే....ప్రభుత్వ నిధులు కోసం ఎదురు చూడకుండా తానే స్వయంగా ఖర్చులు భరాయించి, పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తారని యదువంశస్తులు, బిసి వర్గాలు కొందరు ఆయన తరుపున భరోసా ఇస్తున్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపి విజయవాడ పశ్చిమ టికెట్ ను యాదవ సామాజిక వర్గ నాయకులు గొలగాని రవికృష్ణకు కేటాయించాలని యాదవ సంఘం నాయకులు బిజెపి నాయకత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఇటీవల కొత్తపేటలోని యాదవ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో యాదవ సంఘం నాయకులు, యాదవ సంఘం నాయకులు బోను సత్యనారాయణ యాదవ్ (సత్తిబాబు) మాట్లాడుతూ విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లో ఎన్నారై గొల గాని రవికృష్ణ గత 15 ఏళ్ల నుంచి అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు అండదండగా నిలిచారని అన్నారు. కరోనా సమయంలో వివిధ వర్గాల వారికి ఆయన పలు విధాలుగా సహాయ సహకారాలు అందించాలని చెప్పారు. విజయవాడ పశ్చిమంలో యాదవుల సామాజిక వర్గానికి 35వేలకు పైగా ఓట్లు ఉన్నాయని, తాము మిగతా కులాల వారితో ఎంతో కలివిడిగా ఉంటామని, రవికృష్ణకు సీటు ఇస్తే రాజకీయ పార్టీలకు అతీతంగా ఆయన్ని గెలిపించుకుంటామని చెప్పిన విషయం తెల్సిందే. యాదవ కళ్యాణ మండపం కార్యదర్శి మురపాల దుర్గారావు యాదవ్ గొలగాని రవికృష్ణకు సీటు ఇవ్వాలని బిజెపి నాయకత్వాన్ని కోరారు. యాదవ సంఘం నాయకులు కోలా ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ మంచిమనిషి అయిన గొలగాని రవికృష్ణ కు బిజెపి పశ్చిమ సీట్ ఇస్తే ఆయన్ని గెలిపిస్తామని ప్రకటించారు. యాదవులను ఇప్పటిదాకా అందరూ ఓటు బ్యాంక్ గానే చూస్తున్నారని, కానీ తమకు అవకాశం ఇస్తే రవి కృష్ణ వంటి మంచి వ్యక్తిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని చెప్పారు. తమకు అన్ని కులాలు వారితో సత్సంబంధాలు ఉన్నాయని అన్నారు.

# ఆదిమూలపు సురేష్ ను ఘనంగా సన్మానించిన ఆర్యవైశ్యులు



**సింగరాయకొండ, కలంకౌంటర్ :** సింగరాయకొండ లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆర్యవైశ్య నాయకులు కొత్తూరి శ్రీ రంగనాయకులు నివాసం వద్ద ఆర్యవైశ్య నాయకులతో ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు,కొండపి నియోజకవర్గ అసెంబ్లీ వైయస్సార్ పార్టీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్.ఈ కార్యక్రమంలో సింగరాయకొండ పట్టణ ఆర్యవైశ్యులుపాల్గొన్నారు.

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com